# ఇబ్రహీంపట్నంలో రూ.650 కోట్లతో 'ఎయిమ్స్'..!

ఈనాడు, అమరావతి: విజయవాడ శివారు ఇబ్రహీంపట్నంలో రూ.650 కోట్లతో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఏర్పాటుకు 'అమరావతి అమెరికన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్' (ఎయిమ్స్) ముందుకొచ్చింది. సోమవారం విజయవాడలో రాష్ట్ర ఆర్థికాభివృద్ధి మండలి సీఈవో జాస్తి కృష్ణ కిశోర్, ఎయిమ్స్ సంస్థ ప్రధాన ఆర్థికాధికారి చంద్ర మొక్కపాటిల మధ్య అవగాహన ఒప్పందం(ఎంవోయూ) కుదిరింది. రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు టక్కర్ సమక్షంలో ఈ పత్రాలు మార్చుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణ కిశోర్ మాట్లాడుతూ ఎయిమ్స్ సంస్థ అమరావతిలో 20ఎకరాల విస్తీర్ణంలో ఆస్పత్రి నిర్మిస్తుందని తెలిపారు. తొలి దశలో రూ.300కోట్ల వ్యయంతో 700 పడకలతో, మలి దశలో మరో రూ.300కోట్లు వెచ్చించి 400 పడకలతో ఆస్పత్రిని నిర్మిస్తుందని తెలిపారు.